నేటి దినపత్రిక
17 వ సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,30 జూలై 2024


# ఘనంగా బల్లిపాడు హైస్కూల్లో శుభ తిథి భోజన పథకం

**అత్తిలి,మేజర్ న్యూస్:** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమం అత్తిలి మండలంలోని బల్లిపాడు గ్రామంలో గల జడ్పీ హైస్కూల్లో సోమవారం జరిగింది. శుభ తిథి భోజన పథకంలో దాతలు విత్తంశెట్టి సత్యనారాయణ కుమారులు సత్తిబాబు,నాగ వెంకట్,గారపాటి వెంకట సుబ్బారావు(బాబ్జి) పెరుగు వేయించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యా యులు, దాతలు ప్రసంగించారు. ఈ శుభ తిథి భోజనం కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గారపాటి ధర్మయ్య,గారపాటి బాబ్జి,ప్రగడ నాగేశ్వరరావు ఎంపిటిసి,విత్తంశెట్టి సత్తిబాబు,వంటాకులశ్రీను,కాళ్లసురేష్,కాళ్ల సూర్యప్రకాష్, గునుపూడి నరేష్,కోరి పూరి వెంకటేశ్వరరావు, విత్తంశెట్టి సూరిబాబు, వాచపోతుల సత్యవతి, కసిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరితోపాటు జనసేన నాయకులుఆకుల రామచంద్రరావు,కసిరెడ్డి అప్పారావు,బండి సోమేంద్ర,దాసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తప్పుల వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ధ్వంసం

- నష్ట పోయిన ప్రతి ఎకరాకు సాయం
- 4 అడుగుల లోతు నీటిలో ట్రాక్టరు నడిపి బాధితులకు మంత్రి పరామర్శ

**పోడూరు,మేజర్న్యూస్:**మండలంవద్దిపర్రు ముంపు ప్రాంతాల్లో మూడు నుండి నాలుగు అడుగుల లోతు వరదనీటిలో రెండు కిలోమీటర్లు ట్రాక్టరు స్వయానా నడిపి, వరదనీటిలో నడచి బాధితులను పరామర్శించి, 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులను మంత్రి రామానాయుడుఅందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు సభలో మంత్రి మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో చేసిన తప్పులు, పాపాల వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ధ్వంసం అయిందని మంత్రి అన్నారు. రాష్ట్రాన్ని రూ 14 లక్షల వేలకోట్ల అప్పులు పాలు చేసి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారన్నారు.

భద్రాచలం, ధవలేశ్వరం వరద ఉధృతి, నీటిమట్టం అంచనాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడునిరంతరం పరిశీలన చేస్తూ ఆయాజిల్లాకలెక్టర్లకు, జిల్లా ఎస్పీలకుఆదేశాలు జారీ చేసి సహాయకచర్యలను వేగవంతం చేస్తున్నారని మంత్రి అన్నారు. వరదతగ్గినతర్వాత నష్టం అంచనాల ను వేసి ప్రతి ఎకరాకు సాయం అందిస్తామన్నా రు. వద్దిపర్రు కలిసి కట్టుగా ఐకమత్యంగా ఉంటుం దని,ఈ గ్రామం అంటే నాకు చాలా ఇష్టమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రైనేజీ ఇన్చార్జి ఇఇ పి.సుబ్రహ్మణ్యే శ్వరరావు, మండల వరదసహాయక ప్రత్యేక అధికారి కె.గంగా ధర్, తహసీల్దారు బి.మురళీ కృష్ణ, యంపిడివో డి.సుహాసిని, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు అయితం సత్య నారాయణ, యంపిపిసబ్బితసు మంగళి,గ్రామ సర్పంచి వడ్లపాటి రాజేంద్ర ప్రసాదు, నాయకులు పెనుమత్స రామ భద్రిరాజు,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెచ్చెట్టి బాబు,ఎంపీటీసీ విప్పర్తిశారద,గ్రామ టిడిపి అధ్యక్షులుశీలంశ్రీనివాసరావు, మేడిశెట్టి బుజ్జి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, పెద్దఎత్తున భాదిత. ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా

- అక్రమాలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు

**ఏలూరు,మేజర్స్యూస్:** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లాలో ఉచిత ఇసుక విధానంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానం పూర్తి పారదర్శకతతో ఎక్కడా అమలు కావాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద24 గంటలూ పనిచేసేవిధంగా సిసి కెమెరాలు, సిబ్బంది తప్పనిసరిగాతప్పనిసరిగా ఉండాలన్నారు. సిబ్బందిని మూడు షిఫ్టులలో నియమించాలని, స్టాక్ పాయింట్ లో ప్రతీరోజు ఉదయం ప్రారంభం నిల్వ,ఆరోజు సరఫరా చేసినది, నిల్వ వివరాలతో పకడ్బందీగా రికార్డులు నిర్వహించాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక ధరలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, నిర్దేశించిన ధరలకంటే అధికంగా వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. స్టాక్ పాయింట్ నుండి బయటకు వచ్చిన వాహనాలను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్బ్యూరోఅధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి,రికార్డులలో గాని,ఇసుక పరిమాణంలోగాని తేడాలుంటే వెంటనే విచారణ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలింపు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలుంటాయని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఇంచార్జి డిఆర్ఓ ఎం.ముక్కంటి, ఆర్డీఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి,ఉప రవాణా కమీషనర్ శాంతకుమారి,గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.రవికుమార్,డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, డీఆర్డీఏ పీడీ కె.విజయరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మొక్కలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధర్మరాజు

**భీమడోలు,మేజర్న్యూస్ :** ఆయిల్ పామ్ ధర పెంపునకు కృషి చేస్తానని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. త్రిఎఫ్ ఆయిల్ పామ్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని భీమడోలు మండలం పోలసానిపల్లి శివారు ఆంజనేయనగరం గ్రామంలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే ధర్మరాజు జెండా ఊపి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రామ్మోహన్, సర్పంచ్ షేక్ రహేమా బేగం హసేనా, టీడీపీ సీనియర్ నాయకులు గన్ని నాగగోపాలరావు, జనసేన మండల అధ్యక్షులు ప్రత్తి మదన్, పుప్పాల శ్రీనివాసరావు, కరణం పెద్దిరాజు, 3ఎఫ్ ఆయిల్ పామ్ సంస్థ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టపగలే వృద్ధురాలిపై దాడి చేసి బంగారం అపహరణ

- గాయపడిన ఆమెను తొలుత పాలకొల్లు ఆతర్వాత రాజమండ్రికి తరలింపు
- జిల్లా ఎస్పి అస్మిన్ పరిశీలన
- పోలీసు జాగిలం,ఫోరెన్సిక్ నిపుణులు రాక

**పాలకొల్లు,మేజర్న్యూస్:** స్థానిక బొండాడ వారి వీధి నందు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఇరువురు దొంగలు ఇంట్లోకి ప్రవేశించి సుమారు రూ.5లక్షలవిలువైనఎనిమిదిన్నరకాసుల బంగారా న్ని వృద్ధురాలిపై దాడిచేసి,ఆమెమెడ నుంచి బలవంతంగా లాక్కున్నారు. కలిశెట్టి అనసూయ అనే 85 సంవత్సరాల వృద్ధురాలిని తలపై రాయితో బలంగా మోది, గాయపరిచి ఈ దారుణానికి వడిగట్టారని పోలీసులు తెలిపారు, శ్రీనివాస జ్యువెలర్స్ యజమాని గిరిజాల శ్రీనివాసు అత్త అనసూయ గ్రౌండ్ ఫ్లోర్ లో నివాసం ఉంటున్నారు, పై అంతస్తులో శ్రీనివాస్ కుటుంబం ఉంటుంది, ఈ విషయం గమనించిన దొంగలు అదును చూసి ఈ ఘాతగానికి ఒడిగట్టారు, వృద్ధురాలు తలకి బలమైన గాయం కావడంతో పాలకొల్లులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ ఉండగా మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి తీసుకెళ్తున్నట్టు పోలీసులు చెప్పారు, సంఘటనా స్థలాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ ఆద్మాన్ నయీమ్ అస్మిన్ పర్యవేక్షించారు, ఫోరెన్సిక్ నిపుణులు, డాగ్స్ స్క్వాడ్తో పరిశీలించారు,ఈకేసును భీమవరం సీఐ రాంబాబు, భీమారం డిఎస్పి, పట్టణ సీఐ కే.మంగాదేవి సిబ్బంది పరిశీలించారు. ఇంటిలో సీసీ కెమెరాలు ఉండడంతో ఇరువురు దొంగల కదిలికలు పోలీసులకు దొరికాయి, కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కారుపై దుండగుల దాడి

- కారు అద్దాలు ధ్వంసం - ఎమ్మెల్యే సురక్షితం

**జీలుగుమిల్లి,మేజర్న్యూస్:**పోలవరంశాసనసభ్యులు చిర్రి బాలరాజు కారుపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపిన వివరాలు ప్రకారం రాత్రి సమయంలో తన గ్రామం బర్రింకలపాడు జంక్షన్ సమీపంలో గుర్తుతెలియని దుండగులు వెనక నుండి రాయితో కొట్టారు. ఈ దాడిలో కారు అద్దం ధ్వంసం అయినట్లు ఆయన తెలిపారు. అయితే ఆకారులో తాను లేనని తాను వేరే కారులో ఉన్నట్లు వెల్లడించారు. జరిగినసంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే పార్టీ నాయకులు కార్యకర్తలు ఎటువంటి ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు.

## విధులను పక్కనపెట్టి పబ్జి గేమ్ చేత పట్టి .... వీడియో తీసిన ఎమ్మెల్యే బాలరాజు

- ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**బుట్టాయిగూడెం,మేజర్న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాల్లో కొంత మంది ఉద్యోగులుతమ విధులను మరిచి ఫోన్కేఅంకితమై పోతున్న విషయం అందరికీ తెలిసిందే. అయినా మనల్ని అడిగే వారు ఎవరన్నారు. అన్న ధీమాతో ఉన్నవారు లేకపోలేదు. ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళినప్పుడు ఫోన్ చూసుకుంటూనే సమాధానం చెప్పేవారు చాలామంది ఉన్నారు. అందులో భాగంగానే ఓ ఉద్యోగి తన విధి నిర్వహణ పక్కనపెట్టి పనివేళల్లో తాపీగా పబ్జి గేమ్ ఆడుతున్న ఫోటోని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీశారు. ఆయన ఓ సాధారణ వ్యక్తిగా మండలంలోని కోట రామచంద్రపురం ఐటీడీఏకు వెళ్లారు. అక్కడ అన్ని ఆఫీస్లు అంతా కలయ తిరుగుతు ండగా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యక్తిని గుర్తించారు. అతనిపై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరినట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కెర్లు కొడుతున్నాయి. ఇంతవరకు ఏ ప్రజాప్రతినిధి చేయని విధంగా ప్రస్తుతం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేయడం అభినందనీయమని పలువురు చెబుతున్నారు.

## కేంద్ర బడ్జెట్పై ఎం.నాగులపల్లిలో రైతుల నిరసన

**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:** మండలంలోని ఎం.నాగులపల్లి గ్రామంలో కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం చేసి రైతుల నిరసన తెలిపారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, రైతు రుణాలు మాఫీ చేయాలంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి కట్టాభాస్కరరావు,మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులుకేటాయించాలనికోరారు. ఈ కార్యక్రమం లో పలువురు రైతులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధిపై దేశ వ్యాప్తంగా

# నైపుణ్య గణన చేపడతారా ?

- పార్లమెంటులో తొలిసారిగా గళం వినిపించిన పుట్టా మహేష్

**న్యూఢిల్లీ /ఏలూరుమేజర్స్యూస్:**పార్లమెంట్లోప్రశ్నోత్తరాల సమయంలో 85 వ ప్రశ్నపై సోమవారం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ యువతలో నైపుణ్యత పెంచి, ఉపాధి ప్రోత్సాహకాలను ప్రకటించిన ఆర్థికమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలో 2019 - 2024 మధ్యన ఉన్న ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనలో విఫలమైందని, జాతీయ సగటుతో పోలిస్తే నిరుద్యోగ శాతం అంధ్రప్రదేశ్ లో ఎక్కువగా ఉందని,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ యువత సామర్థ్యాన్ని గుర్తించేందుకు నైపుణ్యఆధారిత జనాభాగణనని రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తెలిపారు. దేశ జనాభాలో 5వ వంతుపైగా ఉన్న మన తాజా పట్టభద్రుల,యువనిపుణులు యువతప్రయోజనాల కోసం దేశం మొత్తానికి ఒకేవిధమైన నైపుణ్యగణననునిర్వహించడానికీ కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందా?లేదాఅవి కేంద్ర మంత్రి నుండి తెలుసుకో గలుగుతున్నానని ఎంపీ అన్నారు. కేంద్రకార్మిక, ఉపాధి శాఖ మంత్రిమన్ సుఖ్ మాండివ్య మాట్లాడుతూ యువతకు ఉపాధికోసం సాధికారత, నైపుణ్యత చాలాఅవసరం. యువతఉపాధి అవకాశాలు అడుగుతున్నారు. ప్లంబర్, కార్పెంటర్ వంటి వృత్తి నిపుణుల కొరత చాలా ఉంది. మంచి ప్రశ్న వేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ని అభినందించారు. యువతలో నైపుణ్యత వెలికి తీయటానికి రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 500 ప్రభుత్వరంగ సంస్థల ద్వారా కోటి మందికి శిక్షణ ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## నవరసపురంలో నిత్యవసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయకర్

**నర్సాపురంరూరల్,మేజర్న్యూస్ :** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కొత్త నవరసాపురంలోని యస్టి కాలనీలో నీట మునిగిన వరద బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యేనాయకర్ సోమవారం అందజే శారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి వ్యక్తిని ఆదుకుంటామని, ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు,జనసైనికులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండ

- నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** వరదలో ఇబ్బంది పడ్డ ప్రతి బాధితుడిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని ఎర్రకాలవవరద ముంపులో నిరాశ్రయులైన బాధితులకు సోమవారం నిత్యావసరాలుపంపిణీచేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం తక్షణసాయంగా ప్రతి ఒక్కరికి రూ.3వేలు,బియ్యం నిత్యవసర సరుకులు అందిస్తున్నామని, త్వరలోనే రైతులందరికీ తగినసాయంఅందిస్తామనిహామీ ఇచ్చారు. ఇప్పటికే ఎర్ర కాలువ ముంపు ప్రాంతాల్లో కూటమి నాయకులు భోజనాలు, నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రతిపక్ష నేత కొట్టు సత్యనారాయణ వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చి కనీస సాయం అందించక పోగా కూటమి ప్రభుత్వంపై విమర్శలకు దిగడం దారుణమన్నారు.

జగన్నాధపురం, మారంపల్లి, ఆరుళ్ళ, నందమూరు గ్రామాల్లో బాధితులకు సాయం అందించారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ మురళీ కృష్ణ, ఎంపీడీవో ఎస్ఎస్శర్మ,మండలఅధ్యక్షులు అడపా ప్రసాద్,ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే పితాని దంపతులు

**పెనుగొండ,మేజర్ న్యూస్:** వశిష్ట గోదావరి ఉగ్రరూపం దాల్చి తీర ప్రాంతంలో ఉన్న లంక గ్రామాలు ముంపుకు గురి కావడంతో గోదావరి ఉధృతి తగ్గాలని కోరుతూ గోదావరి మాతకు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, అనంతలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. సిద్ధాంతంలోని కేదార్ ఘాట్ వద్ద వశిష్ట గోదావరిలో పూజలు నిర్వహించారు. గోదావరి మాతకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలను సమర్పించారు. వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య గోదావరి మాతకుప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుష్పాలు గోదావరిలో సమర్పించి హారతులు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పితాని సత్యనారాయణ కోడలు నాగ సాహితి, టిడిపి గ్రామ అధ్యక్షులు ఉండవల్లి చిన్ని, గణపతి,కట్టా శ్రీనివాస్, బొబ్బిలి శ్రీను రవి వర్మ మారుతి, శ్రీరామ్ మూర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలి : సిఐ రామకృష్ణ

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఆటోయజమానులకు,టాటా మ్యాజిక్ డ్రైవర్లకు సోమవారం నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్, ఆటోకు సరైన పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డుపై డ్రైవింగ్ నిదానంగా చెయ్యాలని, ఎక్కువ మందిని ఎక్కించుకోకూడదని, తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రమాదాలు జరగకుండా నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ బి.సురేంద్ర కుమార్, ఎఎస్జి బి.నాయక్,పోలీస్ సిబ్బంది, వాహనాల యజమానూలు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రివర్ ఛారిటబుల్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి చేయూత

ఏలూరు,మేజర్ న్యూస్: రివర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏలూరులో 18వ డివిజన్ యానాదుల కాలనీలో నివాసం ఉంటున్న జాలమ్మ గవర్నమెంట్ కాలేజీలో నర్సింగ్ చదువుతున్నది. ఆమె గొల్లాయిగూడెం కాలనీ నుండి కోట దెబ్బ దగ్గరికి వెళ్ళుటకు నడక ఇబ్బందిగా ఉందని తెలపడంతో రివర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సైకిలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాటూరి సుధాకర్,ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ముళ్ళపూడి, టాటాను ఆదర్శంగా తీసుకోవాలి

**– అంబికా గ్రూప్ సంస్థల చైర్మన్ అంబికా కృష్ణ వెల్లడి**

**ఏలూరు,మేజర్న్యూస్:**సర్.సి.ఆర్.రెడ్డికళాశాల సి.ఐ.ఐ.ఈ.,ఈ.డి.సి.,ఎం.బి.ఏ.,ఐ.క్యూ.ఎ.సి.సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆంధ్రా షుగర్స్ వ్యవస్థాపక అధ్యక్షులైన డాక్టర్ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ 103వ జయంతి, టాటా గ్రూపుల వ్యవస్థాపక అధ్యక్షులు భారతరత్న జె.ఆర్.డి. టాటా120వ జయంతిఘనంగాజరిగింది.ఈసందర్భంగా ముఖ్యఅతిథి గా విచ్చేసిన ప్రముఖ వ్యాపారవేత్త, అంబికా సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ అంబికా కృష్ణ మాట్లాడుతూ మన దేశ, రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య, వ్యాపార అభివృద్ధికి ఎనలేని సేవలను అందించి అలాగే మన దేశ ఆర్థికవ్యవస్థ మరింత పటిష్టంగా ముందుకు సాగటానికి పునాదులు వేసి దిశా నిర్దేశం చేసిన మహనీయులలో ఈ ఇద్దరి పారిశ్రామిక వేత్తలపాత్ర చాలాముఖ్యమైనభూమిక పోషించిందన్నారు.

వీరు చూపిన మార్గదర్శకాన్ని ప్రతి పారిశ్రామికవేత్త ఆదర్శంగా తీసుకుని అవలంభిస్తే మన దేశం అన్ని రంగాలలోఎంతోఅభివృద్ధిసాధించి తీరుతుందని పేర్కొన్నారు.ఈసందర్భంగాడాక్టర్హరిశ్చంద్ర ప్రసాద్, భారతరత్న జె.ఆర్.డి.టాటా చిత్రపటాలకు పూలమాలలు వేసిఘనంగా నివాళులుఅర్పించారు.ఈ కార్యక్రమంలో సర్సి.ఆర్.ఆర్. విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ, డిగ్రీ కళాశాల ఇన్చార్జి కరస్పాండెంట్ కొడాలి సుబ్బరావు, పి.జి.కళాశాల కరస్పాండెంట్ కానాలశ్రీనివాసరావు, మేనేజ్మెంట్ సభ్యులు కె.సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎ.రామరాజు, పి.జి.కళాశాలడైరెక్టర్డాక్టర్ వి.ఆర్.యస్.బాబు యలమర్తి, సి.ఐ.ఐ.ఈ. ఈ.డి.సి. కో–ఆర్డినేటర్ డాక్టర్ తేర రాజేష్, అధ్యాపకులు వి.విజయకుమార్,ఈ.డి.సిసభ్యులుటి.శ్యామ్ ప్రసాద్, యం.ఉపేంద్ర, పాలి హేమంత్ సుబ్బారావు,ఐ.క్యూ.ఎ.సి.కో–ఆర్డినేటర్ డా.జిరాము ముఖ్యఅతిథి ఐనఅంబికాకృష్ణను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈకార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శిక్ష సప్తాహ ముగింపులో విద్యార్థులకు తిధి భోజనం

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** స్థానిక 17వ వార్డు, విశ్వదుర్గేశ్వరి పేటలోని గొర్రెల లక్ష్మీనారాయణ ప్రాథమిక పాఠశాల నందు డొక్కా సీతమ్మ బడి భోజనం పథకం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెలశ్రీధం ్విద్యార్థులకు, వారితల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేశారు.

అనంతరం విద్యార్థులకు స్వీట్స్,ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అజయ కుమారి ఉపాధ్యాయురాలు కవిత,అంగన్వాడీ టీచర్స్ పుష్ప గౌరీ పార్వతి స్కూల్ సిబ్బంది లత, నాగమణి, అరుణకుమారి, జ్యోతి షేక్ రెహమాన్,గొర్రెల శ్రీధర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ పేరు మార్చడం హర్షణీయం

**పెనుగొండ,మేజర్ న్యూస్:** విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని పెనుగొండ మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మంద నవీన్ అన్నారు. ములపర్రు గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దిగుంట చెరువు స్కూలు నందు పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏవిధంగా ఉన్నాయి అని పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకుని,పిల్లలతో కలసి భోజనం చేస్తూ వారితో ముచ్చటించారు. పిల్లలకు వారం మొత్తం విధంగా టైం టేబుల్‌లో మెనూ ఉందో అదేవిధంగా వారికి పెడుతున్నారో లేదో ప్రధానోపాధ్యాయుడిని అడిగితెలుసుకున్నారు.అలాగే నూతనంగా కూటమి ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకం పేరుని మార్చి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకంగా పేరు మార్చడం చాలా హర్షించదగిన విషయం అని, ఇది అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలు,స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## చిట్టవరం, గొంది గ్రామాల్లో జనసేన క్రియాశీల సభ్యత్వం

**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని చిట్టవరం గొంది గ్రామాల్లో సోమవారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని నమోదు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనియోజకవర్గంలో చేపడుతున్నఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఏ పార్టీ ఏర్పాటు చేయనటువంటిన్ని జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రారంభించారనిఆయన అన్నారు.మహా యజ్ఞంలా 4వ విడత క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో శుభదిన్ భోజనం

**నర్సాపురం,మేజర్న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సోమవారం శుభదిన్ భోజన్ కార్యక్రమాన్నినిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 22 నుండి 29 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో భోజనం ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా బాలిక ఉన్నత పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ విద్యార్థులతో కలిసిభోజనం చేశారు. స్వీటు హాటు, అరటిపండు తదితర వాటిని భోజనంతో పాటు విద్యార్థులకు అందజేశారు.

## 31న నరసాపురం న్యాయవాదుల సంఘం ఎన్నికలు

**నరసాపురం,మేజర్ న్యూస్:** నరసాపురం న్యాయవాదుల సంఘానికి నూతన కార్యవర్గ ఎన్నికలు ఈ నెల 31వ తేదీన జరుగుతాయని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లమిల్లి జోసెఫ్ తెలిపారు. నూతన కార్యవర్గంలో ఇప్పటికే 10 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని ఆయన వివరించారు.మిగిలినస్థానాలైన న్యాయవాదుల సంఘం అధ్యక్ష పదవికి చేగొండి రంగ రామమోహన్ బాలాజీ, గన్నాబత్తుల మత్స్య వల్లభరావు, ప్రధాన కార్యదర్శి పదవికి రొక్కాల గ్లాడ్ స్టన్ కుమార్, రంపా పుల్లాజీ, గ్రంధాలయ కార్యదర్శి పదవికి కె.అమరేశ్వరరావు, నారిన శ్రీనివాస రావు, క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి పదవికి మేడిది శ్రీమంత్, కొప్పినీడి చిట్టి పద్మజ, మహిళా ప్రతినిధి పదవికి బొడ్డు ప్రగతి, రొక్కాల జెస్సికళ పోటీలో నిలిచారన్నారు.పోలింగ్ బుధవారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4–30 గంటలవరకు స్థానికకోర్టు ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. అనంతరం ఓట్లను లెక్కించి అదేరోజు ఫలితాలను కూడా వెల్లడిస్తామని జోసెఫ్ తెలిపారు.

## ప్రశాంతంగా డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరులోని సిద్ధార్థ క్వెస్ట్ సిబిఎస్సి పాఠశాలలో డిపార్ట్మెంటల్ పరీక్షలలో రెండవ రోజు సోమవారం సజావుగా నిర్వహించడం జరిగిందని ఏలూరు ఆర్డీఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి చెప్పారు. సోమవారం ఉదయం జరిగిన పరీక్షలలో 38 మంది అభ్యర్థులకు గాను31మందిఅభ్యర్థులు హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షలలో 65 మంది అభ్యర్థులకు గాను 50 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఆర్డీఓ ఖాజావలి తెలియజేశారు.

# బెజవాడ కోడు, దమయపర్తి ప్రక్షాళన పనులు

**– పరిశీలించిన మంత్రి రామానాయుడు**

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** వైసిపి ఐదేళ్ల పాలనలో బెజవాడ కోడు, దమయ్యపర్తి మురుగు డ్రైన్ల లో అర్ధ రూపాయి పని నోచుకోకపోవడం వల్లనే పాలకొల్లు పట్టణంలో ముంపు సమస్య ఎదురయ్యి ప్రజలు కష్టాలు అనుభవిస్తున్నా రని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన సోమవారం పాలకొల్లు పట్టణంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో చేపట్టిన బెజవాడ కోడు, దమయ్యపర్తి మురుగు డ్రైన్ ప్రక్షాళన పనులను పరిశీలించారు. ఆయా పనులకు సంబంధించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కనీసం మురుగు డ్రైన్ల లో తట్ట మట్టి ఎత్తడం గాని , గుర్రపు డెక్క తొలగించడం వంటి పనులు జరగకపోవడం వల్లనే చిన్నపాటి వర్షం వచ్చిన హౌసింగ్ బోర్డ్ కాలనీ,అల్లు వెంకటసత్యనారాయణకాలనీ,పలునివాసకాలనీ ప్రాంతాలు జలాశయాలుగా మారుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రైనేజీ ఇన్చార్జి ఇ ఇ పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు,పురపాలక కమీషనరు బి.విజయ సారథి, డిఇలు జి.వినోద్ చంద్, కె.రాజ్ కుమార్, ఏఇ లు యం.సాంబ శివుడు,జి.సతీష్,నాయకులు జీవి,పెచ్చేట్టి బాబు,కర్నేని గౌరు నాయుడు, ధనాని శ్రీరామమూర్తి, దేవగానుగుల వరలక్ష్మి, కాపిశెట్టి జయరాం బత్తుల కృష్ణ, నంద అప్పలస్వామి,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు,పెద్దఎత్తున ఆయా వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

## కవ్వగుంటలో దళిత మాజీ సర్పంచ్, యువకుల పై దాడికి నిరసన

**– కలక్టరేట్ వద్ద బాధితులతో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆందోళన**

**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం కవ్వగుంట గ్రామంలో కొంత మంది వ్యక్తులు దళిత మాజీ సర్పంచ్ మద్దాల నాగయ్య తోపాటు కొంత మంది దళిత యువకులపై మారణాయుధాలతో దాడి చేశారని ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్ నాయుకుల ఆద్వర్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కవ్వగుంట గ్రామంలో దళితులపై దాడి చేసి తిరిగి దళితులనే కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని,దళిత యువకులపై అక్రమ కేసులు బనాయించారని ఎమ్మార్పీఎస్ నేతలు ఆరోపించారు.

పెదవేగి పోలీసులు దళితులపై దాడి చేసిన వారిని వదిలి, దళితేతరుల దాడిలో గాయపడ్డ దళితులపై కేసులు నమోదు చేయడం అన్యాయమని దళిత సంఘాల నాయకులు ముళ్ళపూడి సుమన్ మాదిగ,బయ్యారపు రాజేశ్వరరావుమాదిగ, కాశీ కృష్ణ మాదిగ,ఐనపర్టీ మాధవరావు మాదిగ, మాజీ సర్పంచ్ మద్దాల నాగయ్య తదితరులు దళితులపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టకుండా,దాడులలో గాయపడ్డదళితులపై కిడ్నాప్‌కేసులు,హతాయత్నం కేసులు నమోదు చేయం పట్ల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

## అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరిన మైనర్ బాలిక

**– హిమోగ్లోబిన్ తక్కువ కావడమే కారణం అన్న వైద్యులు**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం బాలిక ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఓ మైనర్ బాలిక,ఎఫ్సీఐ కాలనీ రోడ్ నెంబర్ 7లో గలఒకవసతి గృహమునందు ఉండి చదువుకుంటుంది. ఉంగుటూరు గ్రామానికి చెందిన ఈ మైనర్ బాలిక ఆదివారం రాత్రి అపస్మార్క స్థితిలో ఏరియా ఆసుపత్రిలో జాయిన్ కావడం పలు అనుమానాలకు తావిచ్చింది.

అర్ధరాత్రి వరకు చికిత్స అందించిన వైద్యులు ఆమెకుదుటపడిందంటూ తిరిగి వసతి గృహానికి పంపించారు. దీనిపై పలు కథనాలు రావడంతో సమాచారం అందుకున్న విద్యాశాఖ, పోలీస్, బాలికా సంరక్షణ సభ్యులు పలువురు వసతి గృహానికి వెళ్లి ఆహార పదార్థాలు వసతులు మొదలైన అంశాలపై తనిఖీలు చేశారు. పలువురు విద్యార్థులతో మాట్లాడి వారి సమాచారాన్ని రికార్డ్ చేసుకున్నారు. ఐపిడిఓ సరస్వతి తెలియజేసిన సమాచారం ప్రకారం బాలిక ప్రస్తుతానికి అన్ని విధాల బాగానే ఉంది రానున్న రోజుల్లో మరిన్ని రిపోర్టులో రావాల్సి ఉందని వీటన్నిటినీ ఉన్నతాధికారులకు అందిస్తామని తెలియజేశారు.విద్యాశాఖవారు గుర్తింపుకు సంబంధించిన పత్రాలను వివరాలను తీసుకుని వెళ్లారు.

బాలిక అపస్మారక స్థితిలోకి రావడానికి గల కారణం, మెడికల్ రిపోర్టులు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# నాణ్యమైన భోజనంతో విద్యార్థులకు ఆరోగ్యం

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం వల్ల ఆరోగ్య వంతులుగా ఉంటారని ప్రధానోపా ధ్యాయులు మడపం కృష్ణమోహన్ విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. మండలంలోని మారుమూల గ్రామమైన రెడ్డి బొడ్డేరులో శిక్ష సప్తాహ కార్యక్రమంలో భాగంగాతిధిభోజన్– శుబ్ బోజన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనంఅందించడం ఎంతోహర్షించదగ్గ విషయమని తెలియజేశారు. రోజువారి మెనుతోపాటు రెడ్డి బొడ్డేరు గ్రామానికి చెందిన కారం స్వర్ణ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు అదనంగా అరటిపండు జిలేబి పెరుగు అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు మనకు కృష్ణమోహన్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అన్ని పాఠశాలలో శుభ తిధి భోజనాలు

**భీమడోలు, మేజర్ న్యూస్:** మండలంలో సోమవారం అన్ని పాఠశాలలో శుభ తిధి భోజనాలు ఘనంగా జరిగాయి. మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ కుమార్ ప్రాథమిక పాఠశాల గుండుగొలను నెంబర్ 2,ప్రాథమిక పాఠశాల పొలసానిపల్లి నందు హాజరయ్యారు. గుండుగొలను నెంబర్ 2 పాఠశాల నందు దాత గ్రామస్తులు బంటు విజయ్ కుమార్ అరటిపళ్ళు స్వీట్స్ పెరుగు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంతో పాటు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ కుమార్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు వి.రమ రాణి ఇతరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పొలసానిపల్లినం 2 ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివిఆర్ మోహన్ రావు ఈనెల పదవీ విరమణ సందర్భంగా విద్యార్థులకు శుభ తిది భోజనం ఇవ్వడం జరిగినది.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు భాస్కర్ కుమారు పాల్గొన్నారు.

## భీమడోలు తహసీల్దార్ బదిలీ – మండల అధికారులు సత్కారం

**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు తహసీల్దార్‌గా సార్వత్రిక ఎన్నికల సమయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఎంఆర్వో వరహాలయ్యను మండల అధికారులు సత్కరించారు. సోమవారం సాయంత్రం భీమడోలు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత,సిఐ రవికుమార్, మండల వీఆర్వోలు, సర్వేయర్లు, వీఆర్ఏలు తహసీల్దార్ వరహాలయ్యను దుస్సాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో భీమడోలు ఎస్ఐ సుధాకర్, డీటీలు షంషూద్దీన్, మాధవరావు, ఆర్ఐ, వీఆర్వో సంఘ అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామ నర్సాపురంలో ఉచిత వైద్య శిబిరం

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** రామ నర్సాపురంలో మలేరియా, సీజన్ వ్యాధులకు కిడ్నీ బాధితులకు సోమవారం నిర్వహించిన మెడికల్ క్యాంపు విజయవంతమైందని ఏలూరు కు చెందిన సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పెరికెవర ప్రసాద రావు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ఈ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు.ఈ క్యాంపులో 300మందికిపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.రామ నరసాపురంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు వినియోగించుకోవాలని కుంజ నాగరాజు రామ లక్ష్మణ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కోరారు. ఈ క్యాంపునకు డాక్టర్ సురేష్ డిప్యూటీ డిఎంహెచ్ నాయకత్వంలో డాక్టర్ భాగ్యశ్రీ పాల్గొని ఈ మెడికల్ క్యాంపు ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు అశోక్ రెడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు.